The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ „ „ ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౬

హైదరాబాదు, (దక్కను.)
GOLCONDA PATRIKA.
HYDERABAD, (DN.)

ఒకవారము తరువాత ప్రాతఃపత్రికకోరిన వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ ఆశ్వీజ బ॥ ౧ శనివారము 15-10-32 { సంచిక ౮౫

జాతిసమితి

(గతసంచికతరువాయి)

సామ్రాజ్యకాంక్ష

పందొమ్మిదవ శతాబ్దిలో సామ్రాజ్యములను, కాలనీలను, సామంతరాజ్యములను సంపాదించుటకై యందు పోటీప్రారంభమాయెను. ఆఫ్రికానంతయు యూరోపాఖండదేశములు పంచుకొనెను. గ్రేటుబ్రిటను మొదట ప్రవేశించెను. తరువాత ఫ్రాన్సున్ను ఆటుపిమ్మట జర్మనీయున్ను ప్రవేశించినవి. కట్టకడపటవచ్చినది ఇటలీదేశము అందువల్ల ఇటలీకెనకు ఈప్రపంచమందు చోటే లేదనియు, మూలవస్తువులను కొనుటగాని తయారుచేసిన వస్తువులను అమ్ముటగాని తనకు తగినన్ని కాలనీలు లేవనియు ఈపాటు మొరపెట్టవలసి వచ్చినది. అందులో ఇప్పుడు ఇటలీయందు పరిశ్రమలున్ను జనసంఖ్యయున్ను అంతకంతకు హెచ్చుచున్నవి. ప్రాచ్యదేశములందును యిదే చరిత్రను కనుగొనవచ్చును. జపాను దేశమందు పరిశ్రమల సంఖ్యతోపాటు జనసంఖ్యయు నానాటికి పెరిగిపోవుచున్నది. ఇట్లు అతివేగముగా వృద్ధియగుచున్న తమ జనులకు జీవనమేర్పరుచుకొనుటకుగాను క్రొత్త క్రొత్త కాలనీలను సామంతరాజ్యములను సంపాదింపవలయునని యూరోపాఖండ దేశములన్నియు వెఱ్ఱెత్తినట్లు పోటీచేయుచున్నవి ఈ స్థితిలో యుద్ధము తప్పదాయెను.

అనాక్రాంతమైనభూమి అంతకంతకు తగ్గుచుండెను. ఆసియా ఖండమందు చైనా తప్పతక్కిన ప్రదేశములన్నియు ముందే ఆక్రమింపబడియుండెను. ఇండియాదేశము అప్పటికే బ్రిటిషువారి వశమందుండెను. అట్లే యితరదేశములును యెవరో ఒకరివశమందుండి యుండెను.

ఇంతవరకును యితరులు తయారుచేసి పంపుచుండిన పారిశ్రామిక వస్తువులను కొనుచుండిన కాలనీలున్న, సామంతరాజ్యములును యిపుడు తామే పరిశ్రమలను విశేషముగా అవలంబించుచు యూరోపాదేశములలో తయారుచేయబడి

న వస్తువులను తమ దేశములలోనికి చొరనీయకుండ అడ్డుపెట్ట సాగిరి. ఆస్ట్రేలియాయున్న కెనడాయున్న అప్పటికే పరిశ్రమల మార్గమందు చాల ముందుకు వెచ్చియుండెను. దక్షిణ ఆఫ్రికా కాలనీలస్థితికూడ అట్లేయుండెను. ఈ కాలనీలన్నియును యిప్పుడు ౧౦ యేండ్లకు ముందున్నట్లు పరిశ్రమల వలన తయారైన వస్తువులను ప్రవేశపెట్టుటకు తగిన అంగళ్లు కాకపోయెను. ఇట్టి సందర్భములలో జాతికి జాతికి స్పర్థయుండిన యుద్ధము తప్పనిదిఅయ్యెను. ౧౯౧౪ లో ఆ యుద్ధము సంభవించెను. అప్పుడు సంభవింపనిచో అది తర్వాతనైనను సంభవించియే యుండెడిది.

ఒకజాతి మరియొకజాతితో ఈర్ష్య వహించి అంగళ్లకై గుడ్డిగా పోట్లాడు పద్ధతిని యింకను సాగించుచునే యుండినచో గలుగు ఉపద్రవము స్పష్టమయ్యెను.

జాతులు మేల్కాంచుట

జాతుల పరస్పర సంబంధములలో ఈర్ష్యయుండకూడదనియు, పురాతన ప్రపంచక్రమము అంతరించినదనియు, యేజాతియు తనమట్టుకు తాను అనుకొని కాలము గడుపుటయే సాధ్యముకాదనియు, ప్రతిజాతియును ప్రపంచ మండలితోడి జాతులయెడల తన ధర్మమును గుర్తింపక తప్పదనియును— యింతవరకును తగవులాడుచుండిన జాతులు ౧౯౧౮ లో గ్రహింపవలసివచ్చెను. ఇట్లు గ్రహించుటకు చరిత్రలో కంతయు యిదియే మొదటిసారి. ఇదియే జాతిసమితి సాధించినది. యుద్ధము, అందువల్ల కల్గిన కష్టములు లేకుండినచో తగవు లాడుచుండిన జాతులు ఈవిషయమును గ్రహించుటకు అవకాశమే యేర్పడియుండదు. మనపటి వలెనే యితర జాతులయెడ స్పర్థను, ఈర్ష్యను అనుమానమును వహించి ప్రవర్తించుట యిపుడు యే జాతికిని దుస్సాధ్యమాయెను. ద్వేషము వలన లాభములేదనియు, అనుమాన ద్వేషములు నిగ్రహింపబడనంతవరకు, ప్రపంచము నాశనమునకే ఒడిగట్టుచుండుననియు, ఆ నాశము నుండి తప్పించుకొనవలయునన్న సహాకార భావమే మార్గమనియు— జాతులన్నియును యిపుడు తెలిసికొనగలిగెను. ఇట్లు యుద్ధానంతరము ప్రపంచమునందలి జాతులన్నియును జీవితములు ప్రేమాధారములని గ్రహించి అందుకు తగినయంత్రము నేర్పరచెను.

జాతిసమితి సృష్టి

అంతట కొన్ని జాతులు ఒక ఒడంబడికను గావించుకొని దానిని వ్రాతమూలమున పత్రముపై నెక్కించి చేవ్రాలుచేసిరి. ఈ ఒడంబడికను యితర దేశములును ఒప్పుకొని చేవ్రాలు చేయవచ్చునని సూచింపబడెను. ఈ రీతిగా జాతిసమితి ఆ విర్భవించెను. ఈ సమితియొక్క ప్రధానోద్దేశ్యము యుద్ధనివారణము.

జాతిసమితి ప్రతిష్ఠాపనము అంతర్జాతీయసమాధానమునకు ప్రథమప్రయత్నము. ప్రపంచచరితమునందు నడచినొక గొప్పఘట్టము. అది పోరుకు ఆతురపడుచున్న జాతులను అడ్డగించి, లోకముయొక్క ధార్మికాభిప్రాయ శక్తిచే వారిని సమాధాన పడునట్లు చేయుటకు అనుకూలించుయంత్రము; యుద్ధమునకు యత్నించుచున్న దేశములకు యుద్ధప్రారంభమునకు పూర్వము; లాభాలాభము లను విమర్శించుకొనుటకు తగిన అవకాశమును కలుగజేయుయంత్రము.

(సశేషము)

అస్పృశ్యతా నివారణము

దేవాలయ ప్రవేశములు

క్రింద వివరింపబడిన తేదులయందు సూచించినరీతిని దేవాలయములు అస్పృశ్యుల ప్రవేశమునకై తెరువబడెను. హరిజనులు ప్రవేశించి దేవునిపూజించి ప్రసాదములుగ్రహించిరి.

౨౧-౯-౧౯౩౩ నాడు లక్నోలో నాల్గు దేవాలయములు కరాచీలో అన్నియు.

౨౨-౯-౧౯౩౩ నాడు బొంబాయిలో ౭ దేవాలయములు

౨౫-౯-౧౯౩౩ నాడు క్విలోనులో పురాతనమైన శ్రీకృష్ణాలయము.

౨౬-౯-౧౯౩౩ నాడు మద్రాసు పేట బావుల డివిజను నందలి అంజనేయ దేవాలయము.

౩౦-౯-౧౯౩౩ నాడు పాట్నాలో భాజీకేతను వద్ద గోపీనాధ, జగన్నాధమందిరములు.

౩ ౧౦-౧౯౩౩ నాడు మదనపూరునగరమునకు ౮ మైళ్ల దూరమందున్న కర్నగల్ నగరములో సహారాయి దేవాలయము.

౪-౧౦-౧౯౩౩ నాడు బొంబాయిలో ... శ్కరు బ్రాహ్మనివాసస్థులు నల్పిన శ్రీనారా... పూజయందు హరిజనులు పాల్గొనిరి.

౬-౧౦-౧౯౩౩ నాడు ఆంజనేయ ధర్మశాలయందున్న పాండురంగ దేవాలయము

దశరారోజు నాడు విరారువద్ద జి. డి. వార్తకుగారి శ్రీరామమందిరము.

సార్వజనిక భోజనములు

౨౨-౯-౧౯౩౩ నాడు సాయంకాలము ఆర్యసమాజమువారి యాజమాన్యమున సర్వవర్ణపంక్తి భోజనము జరిగెను. అస్పృశ్యులతో పూర్వాచార పరాయణ హిందువులు భుజించిరి.

౨౩-౯-౧౯౩౩ నాడు ... మధురలో యోగానందస్వామివారి మఠము దగ్గఱ ౧౫౦ మంది పెక్కుజాతులవారు సపంక్తి భోజన జేసిరి.

౨౭-౯-౧౯౩౩ నాడు కాశీలో హిందూ విశ్వవిద్యాలయముయొక్క ప్రధానాచార్యులగు ధ్రువగారు పాకీవాండ్లతోను మాదిగవాండ్లతోను కలసి భుజించిన విందుకు శిష్టాచార బ్రాహ్మణులనేకులు వచ్చిరి.

౨౭-౯-౧౯౩౩ నాడు ఢిల్లీలో డాక్టరు మూంజీగారును తదితరనాయకులును కృపాశంకర దేవాలయములో జరిపినవిందు పంచములతో కలసి విందారగించిరి.

౨-౧౦-౧౯౩౩ నాడు మహాత్మగాంధీగారి ౬౪ వ జన్మదినోత్సవ సందర్భమున హుబ్బళిలో తాండ్రపాపయ్యగారి చావిడిలోను, బెంగుళూరులోను మల్లేశ్వరపు దీనసేవాసంఘము వారు జరిపిన విందములో ఎస్. సి. హూరుకేంపెనీవారి మినర్వా ప్రత్తిమిల్లులో ఫోర్మెనుగారు గావించిన విందులోను అస్పృశ్యులు సవర్ణహిందువులతో కలసి విందారగించిరి

అస్పృశ్యులను బావులకు రానిచ్చుట

౨-౧౦-౧౯౩౩ నాడు రేపల్లె తాలూకాలో నల్లూరుగ్రామమందు సవర్ణ హిందువులు ఆదిహిందువులను పబ్లిక్ బావులలో నీళ్లుతోడుకొననిచ్చి తర్వాత తాము న్న ఆ బావులలోనే నీళ్లుతోడుకొనిరి

౩-౧౦-౧౯౩౩ నాడు మయిలేనిపాలెం గ్రామములో చాలామంది సవర్ణహిందువులు తమ సొంతబావులలో అస్పృశ్యులను నీళ్లు చేదుకొననిచ్చిరి.

అస్పృశ్యులను సవర్ణహిందువుల పాఠశాలకు రానిచ్చుట

౨౦-౯-౧౯౩౩ నాడు జువ్వాడిగ్రామం (కొవ్వూరు తాలూకా)లో పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు గారైన వీరరాఘవయ్యచౌదరిగారి యాజమాన్యమున నడుపబడుచుండు పాఠశాలలో సుమారు ౨౦ మంది ఆదిఆంధ్ర బాలబాలికలకు ప్రవేశమీయబడెను. వారు బీదవారగుటచే వారికి పలకలు పుస్తకములు వగైరాలు ఉచితముగా నివ్వబడెను.

అస్పృశ్యతానివారణ ప్రచారసంఘముల స్థాపించుట

౨-౧౦-౧౯౩౩ నాడు శ్రీయుత పాలకొల్లులో జండా చౌకు నందు సూరి భొట్ల నారాయణమూర్తిగారి యధ్యక్షతను జరిగినసభయొక్క ఫలితముగా అస్పృశ్యతానివారణ సంఘమొకటి ఆగ్రామమందు స్థాపింపబడెను.

౬-౧౦-౧౯౩౩ నాడు ఏలూరులో కే. నాగేశ్వరరావుగారి యధ్యక్షతను జరిగిన రాష్ట్రీయ ప్రచారకసభ అస్పృశ్యతానివారణ ప్రచారణార్థము ఉపసంఘము నొకదానిని యేర్పరచెను.

శ్రీరంగం దేవాలయమందున్న దేవాలయమందున అస్పృశ్యులకు ప్రవేశము కల్పించుటకై ౪-౧౦-౧౯౩౩ నాడు దేవాలయముల కమిటీవారితో సి. రాజగోపాలాచారి బాబూ రాజేంద్రప్రసాదుగార్లు సంప్రదించి ప్రయత్నములుజరుగుచున్నవి.

వ్యవసాయశాఖ డైరెక్టరుగారి 1340 వ ఫసలీ నివేదిక సర్కారువారి ముఖ్య ... సారాంశము

ఈ నివేదిక 1340 వ ఫసలీ, తీర్, 31 వ తేదీతో అంతరగు 12 నెలలకు సంబంధించినది. వ్యవసాయశాల మంతయు ... చేరుటవల్లనది పూర్తియై యున్నది. నిజాముద్దీను హైదరు గారు డైరెక్టరుగా నుండి పనిచేసిరి. వ్యవసాయకార్యములకుగాను రాజ్యమును నాలుభాగములు చేయుటకు సర్కారువారు ఒప్పుకొనియున్నారు.

పరిశోధన:—అర్థిక పరీక్ష. శాస్త్రవేత్త, భిడేగారు, 1... కి 10 మొదలుకొని 27 మాసములవరకు ... కముగా పంటపిచ్చు ఒకపరి జాతిని పిడకీకి పరీక్షింపగా చాలా అడునులలో నమ్మకమైన ఫలితము నిచ్చినది. ఈ విత్తనములను యిప్పుడు రైతులకు యిచ్చుచున్నారు.

అముదాల పరిశోధన యీసారి సంవత్సరమువ్వటికిగాని జయముచూపను. ... గోధుమ విత్తనములను రైతుల ... చున్నారు. ప్రత్తి పరిశోధన యిండియన్ సెంట్రల్ కాటన్ కమిటీ వారివలన జీతము పొందుచు ... సాహెబు కాలిదాస్ సాహ్నిగారు న... న్నారు. వారు సాధారణ జాతికంటె మొ... లాభకరమగు గోవారాణి ప్రత్తిని విశే... చుచున్నారు. ఈ ప్రత్తిని ... ... నాలు యంత్రములు విశేషము... ఉపయోగించుట వలనను, మన సంస్థానమందు ... లక్షల ఎకరముల భూమి ప్రత్తిభూమి ... ఉటవలనను సాహ్నిగారి జయమువలన సంస్థానము ప్రత్తి రైతుల కెంతో లాభము కలుగగలదు.

తనిఖీ:—గోధుమ మొదలగు వానిని పెంచుట పరిశ్రమల తనిఖీ పూర్తియయి ఫలవృక్షముల పెంచు పరిశ్రమల తనిఖీ ప్రారంభింపబడెను. ప్రత్తితెగులు పరీక్షప్రత్తి ... తనిఖీకూడ చేయబడినవి.

సంఘములు:—రైతులకు సహాయముచేయుటకును, కృషిని వృద్ధికి తెచ్చుటకును హైదరాబాదు ఫార్మింగ్ అసోసియేషన్ స్థాపింపబడినది. ఈ సంఘమందు, వ్యవసాయశాఖవారి సూచనల ననుసరించి తమ భూములను సేద్యము చేయగల సభ్య కృషీవలులకు సర్కారువారు సహాయము చేయగలరు.

ప్రత్తి(బ్రానోస్ట్ర) శాసనము లైసెన్సుపద్ధతి:—


నాందేడు, బీదరు జిల్లాలలో ఈ శాసనము లైసెన్సు పద్ధతిని ప్రవేశపెట్టుటవలన కల్తీ చేయకుండ ప్రత్తినిలువచ్చునని కాండీ 1కి రూ. 16-8-0 ఎక్కువగా లాభమును పొందగలుగుచున్నారు ఇతరస్థలములలో శాసనము క్రొత్తగా ప్రవేశపెట్టబడినది. సంస్థానమందు ప్రత్తికి నీరుకట్టుట మానబడినది

ఖుబూలియతులు

అనుకూలమగు షరతులు

క్రొత్త పద్ధతులు, మొదలగు నిబంధనలచే తయారు చేసియున్నాము. ప్రతులు మిగులుటలేదు. ఆలస్యముచేసిన దొరకనేరవు. ధరలు తగ్గించియున్నాము. ౧౦౦ కి రు ౨ లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు.



జవారుపేట

నవసింధుదౌర్జన్యముయొక్క విచారణ

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో చెరువు మాధవరం గ్రామమున నిర్మితము మామూలు రూపాయలు యివ్వని కారణమున గ్రామపోలీసు సింధు [illegible] పోలీసు ముంతజారకచ్చేరీలో నున్న నవసింధు చేతుల్లో గోచీని [illegible] పాకమువారు యిటీవలనే మొన్న మొన్న డిప్యూటీ సూపరింటెండెంటుగారి యొక్క కేసువిచారణార్థము వ్రాసినారు. గ్రామమునకు వచ్చెనని యూరగావుల్లో పోలీసు కేటులను దెబ్బలు తిన సేతు సింధు [illegible] విచారించెను. ఈ విచారణ కొకదినము పూర్వమునుండి సాక్ష్యమును కప్పిపుచ్చుటకు ప్రయత్నములు గావింపబడెను. ఆప్రయత్నఫలితము గా పోలీసు కేటులను సేపు సింధు [illegible] నవసింధుబాడెను. కాని మధురాపు మోహమ్మదుమియాను గారు ప్రజాక్షేమాభిలాషులును, న్యాయమైన పక్షములను శిక్షించు బుద్ధికలవారును నగుటచే నాసత్యమునుండి తప్పకుండ గ్రహించగలిగిరి. అప్పుడు వారు నిజ్కాళీ చనువిచ్చి యాగ్రయప్రమాదమును గావించిన పిమ్మట సేతుసింధు మామూలురూపాయలు యొన్నిపర్యాయములు చేసితీసికొనెనో చెప్పెను. గొంపోయి వాడెల్లు కొట్టినాడని సత్యమునొప్పుకొనెను. పిమ్మట పోలీసు పటేలు నిజమంగా తెలిపుచ్చవలసి వచ్చెను. మామూలురూపాయలకయ్యే సేవసింధికొట్టుబడినటుల ఇద్దరు సేపసింధులు జేసెను. పోలీసుపటేలు పేరును సిఫారసు చేయబడినది. దౌర్జన్యముజరిగిన కొలదిదినములకు రెండు మామూలురూపాయలు పై నవసింధు కిచ్చినటులుగూడ వారుచెప్పిరి. ఇవ్వాళ నాకేలంటే వని నవసింధునుండి [illegible] లోపలికి పోవ్వకూడినప్పుడు నాకు [illegible] చెప్పెను. పాపము లెంత క్రమపడినను నేరము మాత్రము సిఫారసడినది. మోహమ్మదు మియాగారు దయాళ్ళుగనుక స్వల్పశిక్ష నే యొసంగిరి. ముస్సరజమానాయనుండి తొలగి యధాస్థానమునే స్వీకరించుటకు యుక్తి నవ్వులు గాలించండీ దని ప్రజలు చెప్పుకున్నారు.

తదితర పక్షకక్షలు [illegible] వారి పైనను పోలీసుపటేలు సేతుసింధులయు [illegible] యున్నారట. వారి దౌర్జన్యములను యన్యాయములను యెప్పటికప్పుడు [illegible] బయల్పడుచున్నవి.

వాతావరణ స్థితులు

వర్షాకాలారంభమునుండియు సరిగా వర్షములు కురియుటచే చేల తడిభూములలో ఖరీఫ్ పైరులు [illegible] లేకపోయెను. ఎటులో ధరణికొన్ని పైరులు [illegible] ఎక్కువేసిన చేలలో మాత్రము ఖరీఫ్ పైరులు [illegible] కనములంగా లేవు. మొక్కజొన్న [illegible] హీనముగా నున్నవి. కొన్నిచేలు (మిరపచేలు [illegible]) భాగమంటు పండుననుకోవలెను. [illegible] మెట్ట రబీ [illegible] సంవత్సరముకంటె ఈ సంవత్సరము బాగుగా లేవు. (న. వి.)

చీనాజపానులసంబంధము

జాతిసమితిసభ నియామించిన లిట్టను నివేదికను జపాను ఒకమోస్తరుగా సమాధానపరచెను. మాంచూరియాను గూర్చి రెండు దేశములకును గల వివాదములను పరిష్కరించుటకై సదరు నివేదిక ఒక సలహాసంఘము నేర్పరచవలెనని కూడిం చెను. ఈసంఘమందు రెండురాజ్యములు ప్రతినిధులును, మాంచూరియా ప్రజలప్రతినిధులును [illegible] [illegible]

ఈ నివేదికను జపానువారు ఒప్పుకొనని [illegible] సమ్మతించిరి. అయినను [illegible] ఒహోచూ [illegible] కలుగుచున్నవని కోరుచున్నారు.

జర్మనీఫ్రాంసుసంబంధములు

జర్మనీవారు తమకు ఆయుధవిషయమున యితరజాతులతో సమానముగా చూడవలెననియు లేనిచో తాము ఆయుధవిసర్జన సభయందు పాల్గొనజాలమనియు వెల్లడించిరి. జర్మనీవాళ్లను ఆయుధవిసర్జనసభయందు పాల్గొనునటుల జేయుటకై బ్రిటిషువారు లండనునందు ఫ్రాంసుయిటలీ అమెరికాజర్మనీల ప్రతినిధులతో గూడిన యొక సమావేశమును లండనునందు ఏర్పరుపదలచిరి. అందరికిని అహ్వానములనంపిరి ఫ్రాంసుమాత్రము అటువంటిసభ ఆయుధవిసర్జనసభకు ముందుజరుగుటకూడదని చెప్పుచు నిరాకరించిరి. కాని తుదకు యొట్లో ఒప్పుకొనిరి. అయినను సదరు సభజరుగు చోటుగాని తేదీగాని నిర్ణయింపబడలేదు.

లంకాషైరుప్రత్తిమిల్లులలో సమ్మె

లంకాషైరు ప్రత్తిమిల్లులలో నేతశాఖయందు పనిచేయువాండ్ర జీతములుతగ్గించుటకు యజమానులు పూనుకొనగా పనివాండ్రు సమ్మెకట్టిరి, తుదకు ప్రభుత్వపుకార్మికమంత్రి ప్రవేశించి వివాదమును పరిష్కరించెను. కొన్నికొన్ని దినముల తరువాత నూలువడుకువాండ్ర జీతములనుకూడ యజమానులు తగ్గించుటకు తీర్మానించినందున కూలివాండ్రు సమ్మెకట్టుటకు నిశ్చయించిరి. కార్మికమంత్రి తిరగపురు పరిష్కరింపుటకు పూనినాడు. రెండుపక్షములమధ్యను రాయభారములజరుగుటకు వీలగునట్లు, యిప్పుడు జీతములు తగ్గించుటేది అక్టోబరు ౩౧వ తేదివరకు మార్చబడెను. ఇరుపక్షములవారును తెగేటుగారి అధ్యక్షతను సంధికై మాటలాడుచున్నారు.

హి. ఘ. నిజాముసర్కారువారి రైల్వే ఉద్యోగస్థుల సంఘ సమావేశము

హి॥ ఘ॥ నిజాము సర్కారువారి రైల్వే ఉద్యోగస్థుల సంఘ గృహమందు లోకోవర్కుషాపులయందు ప్రధానులగు ఉద్యోగస్థులు ౧౮-౯-౩౨ సెప్టెంబరు ౨౮వ తేదినాడు సాయంత్రం ౬ గంటలమీదట సభచేసిరి.

అధ్యక్షపదవి నలంకరించిన జి. సూర్యనారాయణగారు [illegible] సమావేశమునకు ఉద్యోగస్థుల సంఘమునకు [illegible] జరిగి [illegible] ఉద్యోగస్థు [illegible] పనిచేయు ప్రధానోద్యోగులకు [illegible] దయచేసి [illegible] సౌకర్యములను [illegible] కోరియుండిరి. [illegible] "[illegible]" అను స్థానమునకు [illegible] టకు వీలులేదని తెల్పిరి.

తర్వాత ప్రధానోద్యోగులు నాయకులు [illegible] తాముచేసిన యత్నముల వలను తాము ప్రతిఫలము పొందలేదని [illegible] బాధపడుచుండెను.

అఖరున చెన్నయగారు [illegible] గిరిగారికిని తెలిపెదము అని చెప్పిరి. [illegible] సెక్రటరీగారు [illegible] ప్రధానోద్యోగులను ఐకమత్యముగ్గా యుండవలసి బోధించెను.

కన్నింగుహెడ్డుపనివాండ్రసభ

హి॥ ఘ॥ నిజాముసర్కారువారి రైల్వే ఉద్యోగస్థులసంఘముయొక్క యాజమాన్యమున, 1932 సెప్టెంబరు 21వ తేదినాడు లాలాగుడ మైదానములో కన్నింగుహెడ్డుపనివాండ్రసభ జరిగెను.

అధ్యక్షపదవి నలంకరించిన అబ్దుల్ హమీదుగారు ఐకమత్యము ధైర్యములేకపోవుటవలన పనివాండ్రకష్టములు అధికమగుచున్నవనియు, దానిపై ప్రధానోద్యోగులు చాడీలుచెప్పకుండునటుల వారు తమనాయకులను తామే ఎన్నుకొనవలెను.

తర్వాత జనరలు సెక్రెటరీగారు సోమయాజులుగారుపల్కుచు, ఉద్యోగస్థులసంఘమువారు ఏజెంటుగారితో మాటలాడి, జీతముల నెక్కువజేయు విషయమునను, సెలవులవిషయమునను, తక్కువ జీతములవారి యిండ్లనసతిపరిజేయు విషయమునను సంపాదించిన లాభములనుగూర్చి తెల్పిరి ఇంకా ఎక్కువమంది సంఘమున జేరి చేయూతనొసగవలెను. సదరు సంఘముయొక్క ఒకశాఖలాలాగుడలో స్థాపితమైనదనియు, పి. గోపాలస్వామి, ఎ. సి. రామచంద్రరావుగార్లు సహాయకార్యదర్శులనియు సోమయాజులుగారు తెల్పిరి పిమ్మట జయధ్వనులతో సభముగిసెను.

1932వ సంవత్సరము సెప్టెంబరు 8వ తేదీకో అంత్యమగు వారముయొక్క

కాలమాన నివేదిక

సాధారణవిషయములు

శీతోష్ణస్థితి:- సామాన్యముగా నున్నది అయితే ఉష్ణమంతయు వర్షము ఒకమోస్తరుగా కురియుచునేయుండినది. అవశేష 1.61"

పైరులు: ఖరీఫ్పైరులు జాగ్రతగా ఉంచుచున్నారు. కొన్నిస్థలములలో కలుపుతీయుచున్నారు

కొన్నిస్థలములలో రబీకిపైరు కట్టుచుయు మరికొన్నిచోట్ల కలుపుతీయుటయు జరుగుచున్నది నల్గొండ, వరంగల్లులలో కొన్నిచోట్ల నాటుచున్నారు.

వ్యవసాయపశువులు

నల్గొండలో [illegible] వచ్చిగడ్డియు, రాయచూరులో కొన్నిస్థలములయందు పశువులమేతయు దొరకుట కష్టముగా నున్నది. ఔరంగాబాదు, బీడ్, పర్భణి, గుల్బర్గా, రాయచూరు, ఉస్మానాబాదు, బీదరు, మహబూబ్నగరు, నల్గొండ నిజామాబాదు, కరీంనగరులలో కొన్నిభాగములయందు పశువుల వ్యాధి ప్రబలముగా నున్నది.

ధాన్యముల ధరలుశహారము

గోధుమలు ఒకహాలీ రూపాయకు		8 1/4 శేర్లు
బియ్యము	,,	7
జొన్నలు	,,	14 1/2

పోయినవారము

గోధుమలు ఒకహాలీ రూపాయకు		8 1/4 శేర్లు
బియ్యము	,,	7 3/4
జొన్నలు	,,	14 1/2

పోయినసంవత్సరము అదేవారము

గోధుమలు ఒకహాలీ రూపాయకు	8
బియ్యము	
జొన్నలు	

గోలకొండపత్రిక

అంగీరస నామసం॥ ఆశ్వీజ బ॥ ౧

శనివారము

హైదరాబాదు రాష్ట్రమునందు అస్పృశ్యుల కష్టముల తొలగించుట

బ్రిటిషు ఇండియాలో అస్పృశ్యతా పిశాచముపై మహాత్మాగాంధిగారు వదలిన అస్త్రము మనరాష్ట్రమునకూడ చొచ్చినది. హైదరాబాదునగరమందేగాక, మన రాష్ట్రమందలి యితర పురగ్రామములయందు సయితము వర్ణహిందువులు ఆదిహిందువుల యెడల తామింతవరకు పాటించిన యంటరాని తనమును మరచిపోవుటకు చేయుయత్నములను గురించి వార్తలు పెక్కులు వచ్చుచున్నవి. ఇదియెంతయు సంతసింపదగిన విషయము. ఆశ్వీజ శు॥ ౭ బుధవారము నాటిపత్రికలో కొందరు అస్పృశ్యులనబడు వారికి ప్రవేశములేని దేవాలయములకు తామునుపోమని చేసిన శపథమును వారినంతకములతోడ ప్రచురించి యుంటిమి. ఈ శపథమును చక్కగ కాపాడినట్లైన ప్రజాభిప్రాయము చాలవరకు అస్పృశ్యతా నివారణకు తోడగును. ఇప్పుడును స్థలాంతరమందు నల్గొండ యమ్మాజిపురములందు విజయదశమినాడు అచ్చటి ప్రజలు అస్పృశ్యభేదము లేక అన్నివర్ణములవారును కలసి గావించిన శమీపూజను గురించిన వార్తలు ప్రకటింపబడినవి. హనుమకొండ మొదలగు యితరప్రదేశములలో వర్ణహిందువులు అస్పృశ్యతా నివారణకై చేయబడుప్రచారమును గురించినవార్తలునూ యిదివరకు ప్రకటింపబడినవి. అయినను ఇప్పటికి చేయబడిన పని మొదటిమెట్టే యనవలయును. ఇంకను అస్పృశ్యులనబడు వారి కష్టముల బాపుటకై యెంతయో చేయవలసియున్నది.

అస్పృశ్యులలోనే అంతర్గతమైన అంటరానితనముమరియొకటియున్నట్లు తెలియుచున్నది. ఆదిహిందువులలో మాలలనబడువారు మాదిగలనబడువారిని తమతో సమానముగా చూచుటకిష్టపడుటలేదని తెలియుచున్నది. దీనికి వర్ణహిందువులు ప్రారంభించిన యస్పృశ్యతయే మూలకారణముగా నుండియుండవచ్చును. ఎట్లున్ననేమి యీయవాంతరభేదము శోచనీయము. మాలలు, హిందువులు తమను సమానముగా చూడవలెనని యపేక్షించెడు పక్షమున తాము మాదిగలను తమతో తుల్యముగా భావింపవలయును. ఇట్లనుటవలన మాలలు మాదిగలను దూరభావముతో చూచునంతవరకు వర్ణహిందువులు ఆదిహిందువులను అస్పృశ్యులనుగా యెంచగూడదని మా యభిప్రాయము గాదు. జన్మసిద్ధమగు అస్పృశ్యతయను మాటయే యుండగూడదని మాయాశయము.

అస్పృశ్యుల కష్టములు వారిని దేవాలయములలోనికి రానిచ్చినమాత్రముననే తీరిపవనుకొనజాలము. ఇప్పుడు అస్పృశ్యులనబడు వారు మన రాష్ట్రమందు పల్లెలలో వెట్టిచాకిరిపనులు చేయుచు జీవనవిషయమున కొన్ని దుస్సహమైన కష్టము లనుభవించుచున్నారని తెలియుచున్నది. శ్రీ॥ శ్రీ॥ మ॥ ఘ॥ నిజాముప్రభువుగారు వెట్టిచాకిరిపనులు జేయు మాలమాదిగెలకు తగినన్ని సౌకర్యములు గల్పించుచు ఫర్మానాలనిచ్చియున్నారు. ఈ సౌకర్యములన్నియు వారికి లభించునట్లు చూడవలసినదని ఆయా సర్కారు ఉద్యోగస్థులకు ప్రత్యేకము ఆజ్ఞ యిచ్చియున్నారు. ఈ సౌకర్యములేవియు లేక వెట్టిచాకిరివాండ్రు కష్టము లనుభవించుటచూచి, "తీర్థానికితీర్థం ప్రసాదానికి ప్రసాదం" అనుమాట జ్ఞప్తికి వచ్చుచున్నది.

గ్రామోద్యోగస్థులగు పటేలుపట్వారీలు యీవిషయమై యెక్కువ ఉదారబుద్ధితో వెట్టిచాకరీలను అస్పృశ్యులనుగా నెంచక తోడిమానవులనిపరిగణించి వారిని సౌఖ్యముందునట్లు చేసినయెడల, గ్రామములందు ... శాంతియేర్పడి తమకును సుఖములభింపగలదని నమ్ముచున్నాము.

స్థానికవార్తలు

కీర్తిశేషులైన శ్రీరాజా పార్థసారథి అప్పారావు బహద్దరువారు

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయము మాయొక్క పాలకులు సంస్థానాధిపతులగు శ్రీరాజా పార్థసారథి అప్పారావు సవాయి అశ్వారావు బహద్దరువారు ౧౯౩౨ అక్టోబరు ౩ వ తేదీ సోమవారమునాడు పరమపదించిరని తెలిసికొని ఈనిలయమువారు మిగుల చింతించుచున్నారు.

శ్రీరాజాగారీనిలయము ప్రారంభసమావేశమున అధ్యక్షతవహించి నిలయమును బహిరంగపరచిరి. తదాదిగనిలయమునకు రాజపోషకులుగా నుండియున్నారు.

శ్రీ రాజాగారిమరణ సమాచారము తెలియగనే నేడు (౮—౧౧—౩౨) సంతాపసూచకముగ నిలయము మూసివేయబడినది.

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయము

౧౯౩౨ అక్టోబరు ౨౧ శుక్రవారము సాయంకాలము ౫॥ గంటలకు నసీరుద్దీనుహాలులోని నిలయము నందేనిలయమున ౩౨ వ వార్షికోత్సవము జరుగునని సభ్యులందరు ... ప్రార్థకులు. శ్రీ రాజా సోమేశ్వరరావు బహద్దరువారు అగ్రాసనమధిష్ఠించ దయతో నంగీకరించియున్నారు.

ఆదిరాజు వీరభద్రరావు
గౌరవ కార్యదర్శి

హైదరాబాదులో ప్లేగు

స్థానికాధికారులు యెంతప్రయత్నించినను హైదరాబాదులో ప్లేగు వ్యాపించుచున్నట్లులనే తెలియుచున్నది. సెప్టెంబరు ౨౫ వ తేదీనాడు జనగాము కొత్వాలుడగు ... గారు అంతకుముందు వారములో జాల్నకింకట ... తనబంధువులను చూచివచ్చి అక్కడ ప్లేగుతగిలినందున హైదరాబాదు ఐసొలేషన్ ఆసుపత్రిలో చేర్చుకొనబడెనట. అతని వయస్సు ౩౫ యేండ్లు ఆతనిగజ్జలో ఒకబొబ్బ లేచియుండి ... ఆసుపత్రిలో ... చేసెను.

మహబూబు హైద్రాబాదు కాంపులలో ౧౦౪ వ నెంబరు ఇండ్లలో ఇమామ్ షరీఫ్ కుమారుడగు మహమ్మదుషరీఫ్ అను మూడేండ్ల పిల్లవానికి ప్లేగుతగిలినదనియు వానిమెడమీద ఒక బొబ్బయున్నదనియు తెలియుచున్నది.

మహబూబు బొయ్యాలి గులాబుసింగు కొత్వాలుడును, పిటీపోలీసు కానిస్టేబిలును అగు మహమ్మదుషర్ఫుద్దీనునకును ప్లేగుతగిలినట్లును అందువల్ల హాకేషన్ ఆసుపత్రికి తీసికొనిపోబడగా అక్కడపరీక్షవలన ఆతని గజ్జకింద ఒకబొబ్బయు ఆతనినెత్తురులో ప్లేగుజీవములును ఉన్నట్లును కనబడెను. కొన్నిరోజులక్రిందట ఆతనియింటిలో చచ్చిపోయినయెలుకలు పడియుండినను ఆతడు ఆయింటిని విడువనందువలన ఆతనికి ప్లేగువచ్చెను.

ఉద్యోగకాలమందు హెచ్చింపు

ఉస్మానియా విశ్వవిద్యాలయమందలి కన్నడమములో ప్రధానుడగు టి. రామారావుగారు ఇంకొకసంవత్సరము ఉద్యోగము చేయుదురు.

గద్వాలరాణిగారి కూతురికి మగబిడ్డ

గోలకొండ సంస్థానపు రాజగు సోమేశ్వరరావుగారి యొక్క గద్వాలరాణి సాహెబగారి కూతురికి ౧౪ రోజులక్రిందట ఒక మగబిడ్డ జన్మించెను. ఈసందర్భమున గద్వాల సంస్థానము సంతోషముతోనున్నది.

హైద్రాబాదు శాసనసభ

నరేళ్లఆరఫున అక్టోబరు ౧ వ తేదీనాడు జరిగిన ఎన్నికలలో శ్రీపతిరావు పాణ్నిట్కారు, బి. ఏ. యల్. యల్. బి. గారును, అబ్దుల్ హస్సను గారును రాబోవు శాసనసభకు ఎన్నుకొనబడిరి.

బావిలోదూకి చచ్చుట

రెసిడెన్సిబజారులో కోమటిచంద్రయ్యకోడలు సెప్టెంబరు ౨౧ వ తేదీనాడు ఆ బజారులోనే పంచముఖి మహాదేవుని గుడిలోనుండు బావిలోదూకి చచ్చెను. శుక్రవారం సంధ్యాహ్నమునుండి ఆమె కనబడలేదు. ఆబావిలో నీళ్లుచేదుకున్న ఒకరికి తెల్లటి చీరకొంగు నీటిపై తేలియాడుచు కనబడగా అంతకుముందే ఒకపడుచుది కనబడలేదని విన్నప్రకారం అనుమానముపై బావిలో వెతకగా సదరు కోమటిచంద్రయ్యగారి కోడలు శవము కనబడెను. పోలీసువారు పంచనామా జరిపినారు.

హైద్రాబాదు లాయర్లసభ

శుక్రవారం ౨౦ వ తేదీనాడు కౌన్సిలుహాలులో పగలు ౧౧—౩౦ గంటలకు లాయర్లసభ స్వాగతగీతముతో ప్రారంభమాయెను. రాజాబహద్దూర్ జి. కృష్ణమాచారి యమ్. యల్. ఏ. గారు అధ్యక్షతవహించిరి. అయితే వారు జబ్బుగానున్నందున వారిపక్షమున అక్బరాలీగారు అధ్యక్షోపన్యాసమును చదివిరి. రిసెప్షన్ కమిటీ చేర్మనుఅగు హాలీ ఫయాజుద్దీను సాహేబుగారు ఇంటవెళ్లు ఉపన్యసించిరి. తర్వాత నిబంధనలు చదివిరి. పిమ్మట సబ్జక్టుకమిటీ యెన్నుకొనబడెను. సాయంత్రము ౪—౩౦ గంటలకు క్రిందితీర్మానములు గావింపబడెను.

(౧) హైదరాబాదులో స్మాల్ కాజెస్ కోర్టు స్థాపింపబడవలయును.

(౨) ప్రతితాలూకాలోను జిల్లాలోను ప్లీడర్లసంఘములు స్థాపితములై హైదరాబాదులోని కేంద్ర ప్లీడర్లసభకు చేర్పబడవలయును.

(౩) జిల్లాలోని భాషలన్నిటిని అనువదించుటకు ఒక అనువాదకుని నియమింపవలయును.

(౪) జుడీషియల్ కమిటీలోఎంతవరకు అభిప్రాయభేదము వచ్చియున్నదో నిర్ణయింపవలయునో అసంబద్ధము గాకుండ ఒక శాస్త్రజ్ఞుని నియమింపవలెను.

(౫) ఈసభ. యెగ్జిక్యూటివు కౌన్సిలువారు ౧౩౩౯ ఫసలీలోచ్చరించినదియు, ౧౩౪౦ ఫసలీలోనే అమలు ౨౦ వ తారీఖున ౨౦ వ నెంబరుతో పునఃప్రకటితమును అయిన ప్రకటనప్లీడర్ల గుణమునకును, గౌరవమునకును కళంకము ... గలిగియున్నదని తలంచుచున్నది.

దయ్యమా మంత్రమా?

హైదరాబాదులో మోహల్లా హిమాయత్నగరములో ఒక ఇంట్లోనికి ప్రతిదినము సాయంత్రము మొదలు రాత్రిపూటకూడా రాళ్లు పడుచున్నవి. వీటిని వేయువారలను నిర్బంధించుటకై ప్రత్యేకముగా నియుక్తులైన పోలీసువారు యెవరిని కనిపెట్టలేక యున్నారు. ఇందువల్ల అనేక పుకారులు బయలుదేరినవి. కొందరు అది మంత్రమని తలచి అందులో ప్రవేశముగల్గి అట్టి సందర్భములను గమనించుటకై ఏర్పరుపబడిన మౌల్వీ నజ్మాలిగారిని (సబిన్స్పెక్టరుగా దిని పిలిపించమని యడిగిరి, మరికొందరు, ముఖ్యముగా ముసలివారు అనంతయు ౨౦ యేండ్ల క్రిందట ఆ చోట బావిలో దూకిచనిపోయిన గొల్లదాని దయ్యముయొక్క పనియని తలచుచున్నారు. అదయ్యము మొదట మొదట కనబడుచు మాట్లాడుచు ఉండెదిగాని యిప్పుడు మాయమైనదనియు అను సను కనబడకుండా ఉన్నదనియు అనుకొనుచున్నారు.

ఇంతకు వింతయేమనగా సామాన్యముగా మనుష్యుడు ఎత్తివేయుటకు సాధ్యముకానంత రాళ్లుపడుచుండినను యిప్పటికి యే అపాయము లేదు.

నల్లగొండ

విజయదశమి

ఆదివారము నాల్గు గంటలకు వైదిక పాఠశాల భవనమునుండి వాయిద్యయుక్తము ఓమ్ [జండా] పతాకము జనసమ్మర్దముతో బైలుదేరెను. ముఖ్యవీధులనుండి శమ్మీల గుడి ద్యానమునకు వెళ్లి శమ్మీ పతాకము యుక్తముగా యమునకే నాగమున జెమ్మివృక్షమున సమావేశము. అన్ని వర్ణములవారు కలిసియుండిరి. ధార్మికయజ్ఞము [హవనం] ఇగ్నిసాన తరము. పూజానంతరము పార్థన విజయదశమిగూర్చి ... గారు ... గూర్చి ... గారు ఉపన్యసించిరి. సాయంత్రము ౭ గంటలయిసెగ్గి వాయిద్య పతాకము ... విక ఘాతకాలకు విస్సనిరి. జయజయ ధ్వనులతో ఉత్సవము శాంతముగా ముగిసెను. (స్వకీయవిలేఖరి)

ఎమ్మాజిపురము

అస్పృశ్యత నివారణ

ఈ గ్రామము తాలూకా షహాబాదులో చేరినది. ఇప్పటి దసరాపండుగకొరకు కొందరి ప్రయత్నముకలన అస్పృశ్యభేదములేక గ్రామపూజ అందరు కలిసి మెలసి సాగించిరి. ... నరసమ్మ ... పోయిరిగాని ... చేసినది.

ఇందుకు ముఖ్యముగా ముసల్మాను. ... మాహి ... రెడ్డి ... ... గారు ...

విరాళములు

రాజా బహాదూర్ వెంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారు రాజమహేంద్రవరము ఆంధ్ర పరిశోధన ... సంస్థకు ... ... నొసగినారు.

... పింగలి వెంకటరామారెడ్డిగారు ... ఒకటిన్నర ... నొసగినారు.

ప్రకటన

మిర్జానిజో నా ... ఖాకరిముల్కు సర్కారాలీ ... గారు ... చెల్లింపుటలో మొఖ్తసరీచేయువిషయమున,

ఇందువలన తెలియజేయుట యేమనగా క్రింద యుదహరింపబడిన ఆబ్కారీశాఖ సరిహద్దులకు జెందిన జిల్లా, సికింద్రాబాదు, మెదకుజిల్లా అత్రాఫుజిల్లా, మహబూబునగరు, భువనగిరి తాలూకా వట్టిపేట, ... , ... మున నిజామాబాదు జిల్లాలోని కామారెడ్డి వ ఎల్లారెడ్డి తాలూకాలు. మద్రాసు పద్ధతిగా ఏర్పాటు ... .

కావున ... మద్రాసు పద్ధతి ప్రకారము ఏర్పాటుచేయుటకు ... గ్రామములయందు ... తెలియజేయుటకు విషయములో ఏర్పాటైన ముఖ్తసరీ ... ముఖ్తసరు ... (జువ్వాని) యొక్క నిస్ఫ్ ... (సగభాగము) (దానివరకు రు ౧౦ ...) ఇనాముగా యివ్వబడును. ముఖ్యమైన గ్రామముయొక్క పేరు, గట్టి వివరము లేక సర్వేనంబరు ... మహాకమాయొక్క ముహాతమీం లేక నిజామతుకు ... ద్వారా తెలుపవలెను.

ఇట్టి జిల్లాలో చెల్లగింత యెన్నదినములనుండి జరుగుచున్నదియు ఒకవేళ నిలచిపోయిన యెడల మొఖ్తసరీ జరిగినయెడల ... అవసరమైనయెడల ... ముఖ్తసరు యొక్క పేరు ఎవరికిని తెలుపక గుప్తముగా వుంచబడును.

సం॥ ౧౩౪౨ తే ౧౦ ఆజారు
౧౯౨౨ ... } సంతకం
మదద్గార్ నాజంగారు

అన్ని రకముల యంత్రసామగ్రులు

బెల్టులు, చముర్లు, మోటారులు, యినుపసామాను, గొట్టముల బందులు, మొదలగునవియు మరియు

పాత యంత్రములు

నూనె యంత్రము, జిన్నింగు యంత్రము, ముద్రణయంత్రము, నుంచుగడ్డచేయు యంత్రము, యింజనులు, బాయిలర్లు, మొదలగునవి.

మా ధరల జాబితాను అడుగుడు:—

The Industrial Engineering co,
pydhowni, Tram Junction Bombay No.3

శ్రీకృష్ణభవను హోటలు

ఆబిద్ బిల్డింగు హైదరాబాదు

ఇచ్చట మంచిభోజనము సకాలమునకు లభించును. ఇష్టమైన ఫలహారములు దొరకును. ప్రయాణీకులకు సౌకర్యములుగలవు. స్టేషనరీ సామానులు మొదలైనవి ఈచోట లభించును. కే. యన్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

SreeKrishna Bhavan Hotel,

సంసారులయందు ఉపయోగించుటకు
అన్ని తైలములలో భూతనాథ తైలము రాజువంటిది.

భూతనాథ కేశ తైలము


మల్లెపూవుల పువ్వుల వాసనలనుకూడా లజ్జింపచేయునటువంటి భూతనాథ తైలము. ఒకసారి వాడుకొనిన ఇతర సువాసనగల తైలములయందు ఆసక్తిని వదలించును. ఇది వాడుటచే అకాలమునందు వెండ్రుకలు నెరయుట, బుద్ధిమాంద్యము, తలనొప్పి, ... మొదలగు శిరోవ్యాధులను నిర్మూలింపజేసి కేశవమూలమును బలపరచి బుద్ధిని వికాసింపచేసి వెండ్రుకలను పుట్టింపచేయుటవలె వృద్ధిపరచి వికాసింపచేయును. ఇది అన్నివిధములైన శిరోరోగములను నిర్మూలించుటయేగాక సుగంధ పరిమళములచే సంతోషము చేయబడు నటువంటి సువాసనగలది. కావున అన్ని తైలములకంటె మా భూతనాథ తైలము రాజువంటిది,



వెల సీసా ౧ కి రూ॥ 0-13-0.

పలయునాకలు యిచ్చటిపల్రిడసులలో తెప్పించుకోవలసినది.

హైదరాబాదు రాష్ట్రమునందు సోల్ఏజంట్లు:
నెం. వి. రామలింగం, నెం॥ 1302, జనరల్ బజారు, శికిందరాబాదు.



ఆరుఅణాల పోస్టేజీతోకూడ మూడు గడియారములు
కల బహుమతులు రూ ౨-౧౫-౦కు మాత్రమే

మాప్రసిద్ధమైన ఆటోమోతియాను ఒకేసారి ౬ సీసాలు రూ 2-15-0 లకు కొనువారికి, (క్రింద చెప్పబడియుండు మా ... బహుమతులు వచ్చును:—ఒక ... డమ్మీ జేబుగడియారము, గట్టియైన (తప్పు పనిగల్గి (5 సంవత్సరములు గ్యారంటీగా పనిచేయగల) ఒక ... గడియారము, ... వేసిన ఒక డమ్మీ చేతిగడియారము, 14 వ క్యారటు ... బంగారపు పాళీగల్గిన ఒక ఫౌంటెన్ పెన్ను ఒక ... మున్ను ... చాలా, ... పటమున్న ప్యాకింగు పోస్టేజీ10 అణాలు

The America r Commercial Store Post Box No 12210 CALCUTTA

పిచ్చి, పక్షవాతము, స్త్రీ రోగములు, బాలరోగములకు

(అమోఘమైన చికిత్సలు)

ఉదయం 8 నుండి 11 గంటలవరకు
సాయంత్రము 4 నుండి 7 గంటలవరకు

విలాసము:—ఎ. జీ. కేత్కర్
హోమియోపతిక్ ప్రాక్టీషనర్
... రెసిడెన్సీ హైదరాబాదు

Reg No. 5

RegNo.M.2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda power Press, Hyderabad and K. Balakrishna Reddy.